
పిల్లలు
నీతి కథలు,పాటలు,పెంపకం
బాల గీతావళి – 1


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010000072

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బాలగీతావళి.

(మొదటితరగతి.)

వేంకటపార్వతీశ్వరకవులు.

ప్రకాశకులు:
ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము,
కాకినాడ.

[వెల రు 0-2-

శ్రీరామచంద్ర.

పీఠిక.

జననిమొదలు విడిచి చదువులబడిఁ బ్రవేశించు పసిబిడ్డలకుఁ దాము తమతల్లియొద్దఁ బాడినపాటలును నాడినయాటలును గూడ గ్రంథరూపమునను, జిత్రరూపమునను బ్రదర్శించి వారి సహజజ్ఞానముతోఁ బాటుగ నక్షరజ్ఞానమును గలిగించుటకే యీ మొదటితరగతి బాలగీతావళి ప్రకటింపఁబడియెను. ఈపద్ధతి మనకు నవీనమైనది గాని యిట్టియుద్దేశముతోఁ బ్రకటింపఁబడిన గ్రంథము లాంగ్లేయభాషయం దెన్నియో గలవు.


ప్రాథమికవిద్య విధాయకమైయున్న యీసమయమున నివి బిడ్డలకు మహోపయోగకరములుగా నుండునను నుద్దేశముతోఁ బలువురు విద్యాశాఖాధికారుల యభిప్రాయము ననుసరించి మే మీకార్యమునకుఁ గడంగితిమి.

మే మిదివఱకే ప్రకటించిన బాలగీతావళి 2, 3, 4, 5 తరగతుల పద్యపాఠగ్రంథములు విద్యాశాఖాధికారుల యనుమతిని బాఠశాలలయం దుపయోగింపఁబడుచున్నవి.

ఇట్టి గ్రంథప్రకటనకుఁ బ్రప్రథమమున మా కుద్దేశము గల్పించిన రావుసాహేబు శ్రీ గిడుగు వేంకట రామమూర్తి పంతులు వారికి మే మెంతయుఁ గృతజ్ఞులము.

విద్యాశాఖాధికారు లీమాప్రయత్నమును సఫలీకృతముగఁ జేసి మాకుఁ బ్రోత్సాహముం గూర్పవలయు నని ప్రార్థించుచున్నాము.

వేంకటపార్వతీశ్వరకవులు.



బాలగీతావళి.

మొదటితరగతి.

తప్పేన్నోయి
తాళాలోయి
దేవుడుగున్నోయి
బాజాలోయి
పళ్లుబియ్యం
దేవుడికోయి
పాలునెయ్యి
బాలుడికోయి




౨

గోరంత దీపమ్ము
కొండలకు వెలుఁగు
గోపాలకృష్ణమ్ము
గోవులకు వెలుగు
మూడంత దీపమ్ము
మేడలకు వెలుఁగు
మారాజు అబ్బాయి
మాకళ్ల వెలుగు



౩

చందమామరావె
జాబిల్లిరావె
కొండెక్కిరావె
కోటివేలుతేవె
బండిమీదరావె
బంతిపూలుతేవె
పల్లకీలోరావె
పారిజాతంతేవె
తేరుమీదరావె
తేనెపట్టుతేవె
ఆటలాడరావె
ఆరగించిపోవె



౪

చిట్టీతపండెరుపు

చిలకముక్కెరుపు

చింతల్లచిగురెరుపు


జీడిపండెరుపు

దానిమ్మపండెరుపు

తాంబూలమెరుపు

తానెరుపుఅబ్బాయి

తనవారిలోన



౫

వానాలు కురవాలి

వరిచేలు పండాలి

మాకొట్లు నిండాలి

బుడుగో బుడుగో.

మాదాసి దంపాలి

మాయమ్మ వండాలి

మాబొజ్జ నిండాలి

బుడుగో బుడుగో.



౬

గుమ్మాడమ్మా గుమ్మాడి

తీగెపాకిందమ్మ గుమ్మాడి

పందిరెక్కిందమ్మ గుమ్మాడి


మొగ్గ దొడిగిందమ్మ గుమ్మాడి

పువ్వు పూసిందమ్మ గుమ్మాడి

కాయ గాసిందమ్మ గుమ్మాడి

పండు పండిదమ్మ గుమ్మాడి

పంచిపెట్టేరమ్మ గుమ్మాడి



౭

కోడీ కోడీ

క్కొక్కొరోకో

కాకీ కాకీ


కావు కావు

తెల్లవారింది

తెలివొచ్చింది


అమ్మ లెమ్మంది

ఆడుకొమ్మంది.



౮

మామయ్య పంపేడు మందలోకెల్లి
పాలేళ్లు తెచ్చారు పాలకావిళ్లు
బుడ్డిముంతలతోటి బుడిగావుపాలు
పదవమ్మ చెల్లెలా పట్టుకొద్దాము;
తోడు పాసెం తోడు
తోడుతే నీచెయ్యి వేడి
వేడివేడి పాసెం జుట్టు
జుట్టితే నీనోరు చుట్టు.



౬

ఇల్లలికి-ముగ్గెట్టి

ఆకేసి-పీటేసి

పప్పెట్టి-బువ్వెట్టి

పాలోసి-పెరుగోసి

అత్తారింటికి-తోవేదంటే

కితకితకితకిత-కిలకిలకిలకిల.



౧౦

ఏడవకు ఏడవకు వెఱ్ఱిఅబ్బాయి

యేడిస్తె నీకళ్లు నీలాలుగారు

నీలాలుగారితే నేజూడలేను

పాలైన గారవే బంగారుకళ్లు

—జో జో—

జోలల్లు పాడితే బాలలకు నిద్ర

నాగసరం పాడితే నాగులకు ఆట


జోలపూమిడిపళ్లు దూరానగలవు

జోడించి తెస్తాడు అబ్బాయిమామ



౧౧

కాళ్లా గజ్జీ-కంకాళమ్మా
వేగూ చుక్కా-వెలగా మొగ్గా
మొగ్గా గాదు-మోటికినీరు
నీరూ గాదు-నిమ్మలవాయ
వాయా గాదు-వావింటకూర
కూరా గాదు-గుమ్మడిపండు
పండూ గాదు-పాపాయికాలు
కాలూ దీసి-గట్టున బెట్టు.



౧౨

ఏనుగొచ్చిం దేనుగు

ఎక్కడ కొచ్చిందేనుగు

మావూరొచ్చిందేనుగు

మంచినీళ్లుతాగిందేనుగు

ఉప్పా డెళ్లిందేనుగు

ఉప్పునీళ్లుతాగిందేనుగు



౧౩

చిప్పిచిప్పిగోళ్లు

సింగరాజుగోళ్లు

మాతాతగోళ్లు


మండాపరాళ్లు

చుక్కచుక్కలగోళ్లు

సుందరమ్మగోళ్లు


ముచ్చటైనగోళ్లు

ముత్యాలజోళ్లు




౧౪

ఒప్పులకుప్ప
ఒయ్యారిభామ
పీలకుచ్చు
వాలు మొగ్గ
విస్తరంటు
ఈన పుల్ల
సన్న బియ్యం
చాయపప్పు
గూట్లోరూపాయి
నీ మొగుడుసిపాయి



౧౫

గుడుగుడుగుంచం—గుండారాగం
పాములపట్టం—పడగారాగం
అప్పల్రాజుగుఱ్ఱం—ఆడుకోబోతే
వేపేగుఱ్ఱం—పెళ్లికిబోతే
నీగుఱ్ఱం—నీళ్లకుబోతే
నాగుఱ్ఱం—పాలకుబోతే
కత్తెయ్యనా—బద్దెయ్యనా
వేణ్ణీళ్లా—చన్నీళ్లా



౧౬

చమ్మచక్క—చారడేసిబుక్క
అట్లుపొయ్యంగ—ఆరగించంగ
ముత్యాలచమ్మచక్క—ముగ్గులెయ్యంగ
రత్నాలచమ్మచక్క—రంగులెయ్యంగ
పగడాలచమ్మచక్క—పందిరెయ్యంగ
పందిట్లోమాఅన్న—పెండ్లిచెయ్యంగ
చాకలాడివాణికింద—జాజిపూలదండ
మోరీలదండ—ముత్యాలదండ
దండోదండ—దండోదండ



౧౭

గట్టుమీదాకోడి—గవ్వల్లాకోడి

త్రొక్కి—తేత్రొంభయ్యా—పిల్లల్లాకోడి


అల్లల్లాకోడికి—ఆకుమిరియంబు

పిల్లల్లాకోడికి—పిండిమిరియంబు

మాతాతకోడికి—మంచిమిరియంబు

అప్పల్లాలా—డిప్పలుముయ్యండి

ఆడుకోఁ—బుడుకోఁ—సంబారుబుడ్డి



౧౮

ఒక్కో—వోచెలియా—రెండువోకళ్లు

మూడుముచ్చిలకా—నాలుగునందన్న

అయిదూచిటిగొలుసు—ఆరుంజవ్వాజి

యేడుంబేడీలు—యెన్మిదిమనమంద

తొమ్మిదితోకుచ్చు—పదిపట్టీడ.



౧౬

చేతులో వెన్నముద్ద

చెంగల్వపూదండ

బంగారు మొలతాడు

పట్టుదట్టి

సందిట కడియాలు

సరిమువ్వగజ్జెలు

చిన్నికృష్ణమ్మ

నిన్నునే చేరికొలుతు.



౨౦

సీతమ్మనాకిటా చిరిమల్లెచెట్టు
చిరిమల్లెచెట్టేమొ చిగురుపూసింది
చెట్టుకదలాకుండ కొమ్మవంచండి
కొమ్మవిరుగాకుండ పూలుగోయండి
అందులో పెదపూలు దండగుచ్చండి
దండతీసుకవెళ్ళి సీతకియ్యండి
దాచుకో సీతమ్మ రాముడంపేడు
దొడ్డిగుమ్మంలోన దొంగలున్నారు
దాచుకో సీతమ్మ దాచుకోవమ్మ
దాచుకోకుంటేను దోచుకుంటారు.